ChimataMusic.com

# అహొ అందాల రాశి.. ఒహొ అలనాటి ఊర్వశి..

**చిత్రం: అంగడిబొమ్మ (1978)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత:ఆచార్య ఆత్రేయ**

**సంగీతం:సత్యం**

---

**పల్లవి:**

అహొ.. అందాల రాశి..
ఒహొ.. అలనాటి ఊర్వశీ..
ఆగలేడు నీముందు ఏ ఋషీ..

అహొ.. అందాల రాశి..
ఒహొ.. అలనాటి ఊర్వశీ..
ఆగలేడు నీ ముందు ఏ ఋషీ..

**చరణం 1:**

నీ అంగ అంగం.. మన్మధుని రంగం..
నీ మేని పొంకం.. రతీదేవి బింకం..
నీ అంగ అంగం.. మన్మధుని రంగం..
నీ మేని పొంకం.. రతీదేవి బింకం..

నీ పైనె మోహం.. తుదిలేని దాహం
నువ్వు రేపు తాపం.. వరమైన శాపం..
నీకే శిల్పి ఇచ్చాడో ఈ దివ్య రూపం!

అహెూ.. అందాల రాశి..
ఒహెూ.. అలనాటి ఊర్వశీ..
ఆగలేడు నీముందు ఏ ఋషీ..

చరణం 2:

నీ మందహాసం మధుమాస పుష్పం..
నీ మధురగాత్రం సంగీత శాస్త్రం..
నీ మందహాసం మధుమాస పుష్పం..
నీ మధురగాత్రం సంగీత శాస్త్రం..

దివిలోని వాడు.. నిన్నంపినాడు..
భువిలోని వాడు.. చవి చూచినాడు..
అతడానాడె అయినాడు నీ దాసుడు!

అహెూ.. అందాల రాశి..
ఒహెూ.. అలనాటి ఊర్వశీ..
ఆగలేడు నీ ముందు ఏ ఋషీ..
ఆగలేడు నీ ముందు ఏ ఋషీ..